క్లుప్తంగా

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



వీపనగండ్ల: ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లోని ప్రజలు, రైతులకు బాధ్యతతో రెవెన్యూ సేవలు అందించాలని తహసీల్దార్ వరలక్ష్మి సూచించారు. సోమవారం వివిధ ప్రాంతాల నుంచి కార్యాలయంలో నూతనంగా చేరిన ఆరుగురు ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా చిన్నంబావి మండలం నుంచి ఇద్దరు, పాన్‌గల్ మండలం నుంచి ఒకరు, రికార్డు అసిస్టెంట్‌గా పాన్‌గల్ మండలం నుంచి ఇద్దరు, మండల సర్వేయర్‌కు సహాయకుడిగా పనిచేసే చైన్‌మెన్‌గా ఒకరు సోమవారం విధుల్లో చేరినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



కొత్తకోట రూరల్: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలని సేవాసమితి ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మద్దిగట్ల కమిటీ అధ్యక్షుడు రాఘవేంద్రచారి అన్నారు. సోమవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో గ్రంథాల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రవికుమార్, మనోహర్, రమేష్, యాది, శంకర్, మంజుల, సబిత, శిరీష తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత



ఆత్మకూర్: మండలంంలోని బాలకిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువగళం యూత్‌సభ్యులు సోమవారం ఐడెంటీ కార్డులు, టై, బెల్టులు, నోట్ బుక్కులు అందజేశారు. పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతుండగా.. రూ.10వేలు వెచ్చించి విద్యార్థులకు ఐడెంటికార్డులు, టై బెల్టులు అందిచామన్నారు. భవిష్యత్తులో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతులు, ఇతర సౌకర్యాలను కల్పించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యువగళం యూత్ సభ్యులు చిరంజీవి, రమేష్, సురేందర్, గంగారాం, మహేష్, సూరి, మహిమూద్, రాజు, అంజి, నర్సింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



వనపర్తి టౌన్: పట్టణంలోని 9వ వార్డు కమిటీని సోమవారం మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ చీర్ల జనార్దన్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షుడిగా చీర్ల మన్యంకొండ సాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల రాజుసాగర్, యూత్ కమిటీ అధ్యక్షుడిగా చీర్ల మణిదీప్ సాగర్, ప్రధాన కార్యదర్శ చీర్ల అనిల్‌సాగర్, కోశాధికారి అంగోత్ మోహన్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు కాగితాల కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి చీర్ల పద్మ, కోశాధికారి గుంటి మణెమ్మ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీరు నాయక్, ప్రధాన కార్యదర్శి అంగోత్ రామునాయక్, కోశాధికారిగా ముడావత్ మంగ్యానాయక్‌ను ఎనుకున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్, నందిమల్ల యాదయ్య, సమద్, దివాకర్, బాబా, రోహిత్, నరసింహ, చీర్ల ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో విరిగిపడిన చెట్టుకొమ్మ

అమరచింత: పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న వేప చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి పడింది. కొమ్మ విరిగి పడిన సమయంలో చెట్టు కింద విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పాఠశాల ఆవరణలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న వేప చెట్టు నీడలో విద్యార్థులు కూర్చొని చదువుకునే వారు. కొంత కాలంగా వేప చెట్లకు వైరస్ సోకడంతో కొమ్మలు బలహీనమై చిన్నపాటి గాలులకు సైతం విరిగిపడుతున్నాయి. ఈక్రమంలోనే సోమవారం ఉదయం పాఠశాల సమయానికి ముందే చెట్టు కొమ్మ విరిగి పడటంతో ప్రమాదం తప్పిందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు తెలిపారు.



కుష్టును తరిమికొడదాం

పాన్‌గల్: మండల వ్యాప్తంగా ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే కుష్టు రోగుల గుర్తింపు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆశా కార్యకర్తలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులను గుర్తించే క్రమంలో స్పర్శ లేని, ఎర్రని రాగి రంగు లేదా గోధుమ రంగు మచ్చలు, కాళ్లు చేతులు మొద్దు బారినట్లు, చమట రాకుండా ఉన్న మచ్చలను కుష్టు వ్యాధిగా గుర్తించి వారి వివరాలను సేకరించాలన్నారు. వారికి ఉచిత చికిత్స అందస్తారనే విషయం తెలయపర్చాలని సూచించారు. దీంతో పాటు పీహెచ్‌సీ ద్వారా అందించే వైద్య సేవలు వివరిస్తూ పీహెచ్‌సీలోనే కాన్పులు అయ్యేలా కృషి చేయాలని కోరారు.

మదనాపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై ఆశా కార్యకర్తలకు డాక్టర్ భవాని ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. స్పర్శ లేని ఎర్ర, రాగి రంగు గల మచ్చలు, కాళ్ల చేతులు మొద్దు బారినట్లు చెమట రాకుండా కనిపించే లక్షణాలు ఉంటే డాక్టర్లను సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఏమాత్రం ఉన్న నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో ఆశాలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ భవాని



గోపాల్‌పేటలో..



పాన్‌గల్‌లో..

గోపాల్‌పేట: ఈనెల 16 నుంచి 31 వరకు ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం ఆశా కార్యకర్తలతో చేపడుతున్నట్లు డాక్టర్ మంజుల తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపులో ఆశాలు పూర్తి అవగాహనతో ఉండి సర్వే చేయాలని సూచించారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్

అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాలను నిలబెట్టే స్థాయికి ఎదగాలని రిటైర్డ్ హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచితంగా బూట్లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించానని, తన కుమారులు సైతం ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. పట్టణాభివృద్ధి కోసం ఎంతో మంది పూర్వ విద్యార్థులు చేయూత ఇస్తున్నారని, ఇందులో భాగంగా తమ కుమారుడు రవీందర్‌రెడ్డి విద్యార్థులకు ఉచితంగా బూట్లను అందించడం సంతోషకరమన్నారు. ప్రస్తుతం రవీందర్‌రెడ్డి డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నాడని, ఇది ఓ తండ్రిగా తనకు ఎంతో గర్వకారణమన్నారు. తను చదివిన పాఠశాలకు ఏదైనా చేయాలనే సంకల్పంతో డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు ఆగస్టు 15 సందర్భంగా బూట్లను పంపించారని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బలరాముడు, పాఠశాల చైర్మన్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బూట్లు అందిస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి

బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

కొత్తకోట: పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దేవరకద్ర నియజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ బ్రాహ్మణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మదనాపురం మండల కేంద్రానికి చెందిన గోపాలకృష్ణస్వామి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణశర్మ, సురేష్‌జీ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్‌రావు, సహాయ కార్యదర్శిగా చంద్రకాంత్, శ్రీనివాస్‌శర్మ, కోశాధికారిగా రాఘవేంద్రచార్యులు, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్‌ఆచార్య, విజయ్‌రావు, కృష్ణకిషోర్, మాధవ్, లక్ష్మణ్‌రావు, రఘుప్రసాద్, హరినాథ్‌రావు, కృష్ణమూర్తి, రమేష్, నర్సింహాచార్యులు, రామారావు, శ్రీకాంత్‌చార్యులు, జగన్‌మోహన్‌చార్యులు, రాజశేఖర్‌శర్మ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

నిరుద్యోగ భృతి అందించాలి

పాన్‌గల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పగిడాల శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని శాగాపూర్, శాగాపూర్‌తండా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గోపాలకృష్ణనాయుడు, సుధాకర్, రామస్వామి, అనంద్, ఆశయ్య, రామస్వామి, చంద్రయ్య, సత్యానారాయణ, జగదీష్‌గౌడు, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' అక్రమాల ఫిర్యాదుపై విచారణ

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరిలో చేసిన ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదుపై సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం జిల్లా అంబుడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి విచారణ చేపట్టారు. గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కొందరు ఉపాధి కూలీలు పనులు చేయకున్నా వారివారి ఖాతాల్లో డబ్బులు వేయించారన్న అంశంపై అదే గ్రామానికి చెందిన చుక్క కర్ణాకర్ అనుమానం వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై విచారణ చేపట్టిన అధికారి ఉపాధి కూలీలను కలిసి పూర్తి వివరాలను సేకరించారు. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరిగిన విషయాన్ని కూడా పరిశీలించి పూర్తి స్థాయి నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ శేఖర్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న అధికారి సత్యనారాయణరెడ్డి

పరిశుభ్రతతోనే రోగాలు దూరం



పాన్‌గల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉండొచ్చని పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు అందించారు. చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం వల్ల కళ్ల కలక నుంచి కాపాడుకోవచ్చన్నారు. కళ్ల కలక వచ్చినవారు రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటూ కంటికి సంబంధించిన మందులు వాడితే తగ్గుతుందని తెలిపారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డా.హరీష్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యాదాత రఘునాథ్‌రెడ్డికి సన్మానం

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, వలంటీర్లకు వేతనాలు చెల్లించి పాఠశాల అభివృద్ధికి బాసటగా నిలిచిన ఎన్‌ఆర్‌ఐ రఘునాథ్ రెడ్డిని విద్యాధికారులు, గ్రామస్తులు సత్కరించారు. మండలంలోని మూలమల్లకు చెందిన రఘునాథ్ రెడ్డి వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. పుట్టిన ఊరి రుణం తీర్చుకోవాలని పరితపించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.8 లక్షలు వెచ్చించి తరగతి గదుల మరమ్మతులు, పెయింటింగ్, ఫర్నీచర్, ఇతర సౌకర్యాలు సమకూర్చడంతో పాటు ఇద్దరు విద్యా వలంటీర్లను నియమించి వేతనాలు చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా నుంచి ఉత్తమదాతగా ఎంపికయ్యారు. అందుకు సంబంధించిన ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ ఎంఈఓ భాస్కర్ సింగ్‌కు అప్పగించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి, ఎంపీటీసీ శ్యామల, ఎంఈఓ భాస్కర్‌సింగ్, జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం సత్యమ్మ, వినయ్‌కుమార్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భీమన్న, వెంకటే ష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



రఘునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

సమస్యలు పరిష్కరించండి

పాన్‌గల్: నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని సోమవారం తహసీల్దార్ చక్రపాణికి సమ్మె నోటీస్ వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 10, 11 తేదీల్లో 48 గంటల సమ్మె నిర్వహించిన సమయంలో 15 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ఈనెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డిమాండ్లను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మె నోటీస్‌ను జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారికి కూడా అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ రామయ్య, శ్రీనివాసులు, సుమిత్ర, నాగేశ్వరి, శైలజ, మల్లేశ్వరి, వసంత, నిర్మల పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకు పోరాటం

పెబ్బేరు రూరల్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు గదాల కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వనపర్తి మండలంలోని చిట్యాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ కన్వీనర్‌గా భరత్‌మాదిగ, కో కన్వీనర్లుగా శివ, భాను మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, కేశవులు, కురుమయ్య, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లు

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఆవరణలోని పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం జెండా పేపర్లను అంటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి, అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్ కళాశాల ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఇంటింటికీ తిరంగా జెండాల పంపిణీ

అమరచింత: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరంగా జెండాలను సోమవారం పంపిణీ చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో పట్టణంలోని పది వార్డుల్లోని ఇళ్లకు జాతీయ పతాకాలను అందించామని, వాటిని వారి ఇళ్లపై ఎగరవేయాలని సూచించామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులు, దుకాణ సముదాయాలు, విద్యుత్ స్తంభాలపై జాతీయ పతాకాలను కట్టించామన్నారు. ప్రజలందరిలో స్వాంతంత్ర ఉద్యమ స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో అన్ని కూడళ్లలో తిరంగాలను కట్టించామన్నారు.



అమరచింతలో..

రాగిజావతో ప్రయోజనాలు మెండు

వీపనగండ్ల: పోషక విలువలతో కూడిన రాగి జావను విద్యార్థులకు ఇవ్వడం వల్ల వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ కమలేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న రాగిజావ ప్యాకెట్లను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. రాగి జావ తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఇనుము, కాల్షియం స్థాయి పెరిగి రక్తహీనతను నివారిస్తుందన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి రాగి జావను అందించాలని సూచించారు. అలాగే ట్రస్టు ద్వారా అందిన చీరలను వంట ఏజెన్సీ కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కతలప్ప, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంజుల, నాగేశ్వరమ్మ, సీఆర్పీ నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



రాగిజావ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కమలేశ్వర్‌రావు

ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

పెబ్బేరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు హాజరై మాట్లాడారు. ఆశ వర్కర్లు 18ఏళ్ల నుంచి పనిచేస్తున్నా.. ఇప్పటి వరకు కనీస వేతనం నిర్ణయించకుండా వారితో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని దుయ్యబట్టారు. నిత్యావసర వస్తువులు ధరలు కొండెక్కి కూర్చున్నాయని, వీరికి అందించే జీతాలతో కనీస పూట గడవని దౌర్భాగ్య స్థితిలో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే వారిపై పనిభారం పెరిగిందని వాపోయారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పోరాటాలు ఉధృతతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగ్య, శాంతమ్మ, లత, బాలకిష్టమ్మ, శ్యామల, ఇందిర, సుజాత, అనసూయ, కల్పన, ఈశ్వరమ్మ, రాధ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అమరచింత: మారుతున్న కాలంలో సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని, వీటి నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ జమీరుద్దీన్ తెలిపారు. మండలంలోని సింగంపేటలో సోమవారం యువకులు, విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ కాలంలో నేరాల రేటు పెరిగిందని, కొంతమంది సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలను బురిడి కొట్టించే చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లకు మేసేజ్‌లు పెట్టడం, ఫోన్‌లో మాట్లాడుతూ బ్యాంక్ వాళ్లమని చెప్పి ఆధార్, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీలను అడిగి అకౌంట్ల నుంచి డబ్బులు కాజేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలా ఎవరైన ఫోన్ చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటిని వదిలి ఇతర గ్రామాలకు వెళ్లే వ్యక్తులు ముందస్తుగా తమ సమాచారం అందించినట్లయితే చోరీలు జరగకుండా పోలీసులు పెట్రోలింగ్ చేస్తారని వివరించారు.



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ జమీరుద్దీన్

పల్లెల రూపురేఖలు మార్చాం



గట్టుకాడిపల్లిలో ప్రమోద్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

గోపాల్‌పేట: తెలంగాణ ఆవిర్భావం తర్వాత పల్లెల రూపురేఖలు మారాయని.. అందుకు నిదర్శనం ప్రస్తుతం కనబడుతున్న అభివృద్ధే అనిరాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి గోపాల్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పొలికెపాడులో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన భవనం ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రం, సీసీ రహదారికి శంకుస్థాపన, ఆముదాలకుంటతండా, చాకల్‌పల్లి లో పంచాయతీ భవనానికి, గోవులకుంటతండాకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రేవల్లి మండలంలోని గొల్లపల్లిలో రోడ్డు నిర్మాణాన్ని, తల్పునూరులో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తల్పునూరులో గ్రామస్తులు తమ గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని నిరసన చేస్తుండగా అక్కడ వారితో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలంటే దానికి ముందు గెజిట్ వచ్చినప్పుడు గ్రామస్తులు వారి అభిప్రాయాలు తెలపాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో గోపాల్‌పేట ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండటమే పార్టీకి బలమని బీఆర్‌ఎస్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని గట్టుకాడిపల్లి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం ఖిల్లాఘనపురంలోని బీఆర్‌ఎస్ మండల కార్యాలయం వద్ద కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి కృషి నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, క్యామ రాజు, విక్రం, సర్పంచ్‌లు సతీష్‌కుమార్, నిర్మల, దేవేందర్, వెంకటరమణ, రాజునాయక్, తిర్మలేష్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'పై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి

పెబ్బేరు రూరల్: గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియగా పాటిస్తామని ప్రభుత్వం చెబుతుందని, దీనికి సంబంధించి కలెక్టర్లకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి వేల మంది పేదలు దరఖాస్తు చేసుకున్నా.. ఎంపీడీఓలు దరఖాస్తుదారులకు రసీదులు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రభుత్వం దరఖాస్తుదారులకు రసీదులు ఇవ్వాలని, అధికారులు ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి, గ్రామ సభలు నిర్వహించిన తర్వాతనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రూ.3లక్షలతో రెండు గదులు నిర్మించుకోవడానికి సాధ్యం కాదని, రాష్ట్ర ప్రభుత్వం రూ 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు జీఎస్ గోపి, తదితర సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

తహసీల్దార్‌కు సన్మానం

ఖిల్లాఘనపురం: తహసీల్దార్ పాండునాయక్‌ను సోమవారం బీజేవైఎం నాయకులు ఘనంగా సన్మానించారు. మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన ఇటీవలే స్థానిక తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవినాయక్, పురుషోత్తం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.